


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

బుధవారం 6-8-2025 పేజీలు : 10


# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

## – బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు

**సుల్తానాబాద్, ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు అన్నారు మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్రావు సుల్తానాబాద్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు, ఎల్లంపల్లి ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలు నాణ్యత పై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణ కోరితే, పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు బయటకు వస్తాయని తెలిపారు. గతంలోనే బిజెపి పార్టీ ఎల్లంపల్లి ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశామని రామచంద్రరావు గుర్తు చేశారు.


మిగతా 7లో...




**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 05,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ విభాగాన్ని, మాత శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవలను, పలు సౌకర్యాలను పరిశీలించారు.క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు, వార్డులు, ఆపరేషన్ థియేటర్ ఇతర బ్లాక్ లను సందర్శించారు.


మిగతా 3లో...


## మాతా శిశు కేంద్రం, క్రిటికల్ కేర్ బ్లాక్ సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**గోదావరిఖని , ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** కాలేశ్వరంపై జస్టిస్ పిసి ఘోష్ ఇచ్చిన నివేదికపై టిఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా అని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ అండ్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసిరారు.మంగళవారం గోదావరిఖని తిలక్ నగర్ సెంటర్ లోని కాంగ్రెస్ పార్టీ 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కన్నెపల్లి పంప్ హౌజ్ వద్ద బిఆర్ఎస్ నేతలు మళ్లీ పాత డ్రామాలను ఆడే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.


మిగతా 6లో...


## కాలేశ్వరం పై అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ డ్రామాలు

- జస్టిస్ ఘోష్ నివేదికపై చర్చకు సిద్ధమా
- స్థానిక ఎన్నికలపై లబ్ధి కోసం ప్రభుత్వం పై నిందలు
- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ అండ్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి






## ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఆగస్టు 8 వరకు సమీకృత కలెక్టరేట్‌లో
- ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంపు నిర్వహణ
- ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 05 :** ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు.


మిగతా 3లో...

## ఇసుకను అనుమతి లేకుండా వేరే మండలాలకు తరలించవద్దు



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 5: ఇసుకను అనుమతి లేకుండా వేరే మండలాలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి తహసిల్దార్ పొల్సూరి జగదీశ్వరరావు ఎస్సై వెంకటేషులు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ధర పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం రోజున ట్రాక్టర్ల డ్రైవర్లు ఓనర్లు తదితరులతో సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక ను ట్రాక్టర్లలో జెసిబి లతో కాకుండా కూలీలతో నింపాలని సూచించారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇసుకను అందించాలన్నారు రోడ్లపై కేజీ వీల్లు నడిపిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని లేనియెడల చట్టరీత్య చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## మద్యానికి బానిసైన యువకుడు

### ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

తంగళ్ళపల్లి ఆగస్టు 5: (ప్రజా జ్యోతి):ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలతో వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ముగ్గం సురేష్ (29) అనే యువకుడికి వివాహం కావడంతోపాటు ముగ్గురు పిల్లలు సంతానం కూడా ఉన్నారు. సురేష్ గత కొంతకాలంగా మద్యంకు అలవాటు పడి, ఎలాంటి పని చేయకుండా ఖాళీగా తిరుగుతున్నాడు. దీంతో కుటుంబ పోషణ విషయంలో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. అయినా పద్ధతిలో ఎలాంటి మార్పు లేకుండా యధావిధిగా మద్యం తాగుతూ పనిచేయకుండా తిరుగుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. మంగళవారం చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని బాబాయ్ ముగ్గం మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తంగళ్ళపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.



## భూ సమస్యలను సత్వరమే పరిష్కరించండి

### - భూ సమస్యల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెల 14 లోగ పూర్తి చెయ్యండి- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మల్లాపూర్ ఆగస్టు 05, ప్రజాజ్యోతి:భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చినభూ సమస్యల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్సత్యప్రసాద్ పేర్కొన్నారు.ఈ మేరకు మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ఈ నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ప్రజలకు సర్టిఫికెట్లు వేగవంతంగా అందేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో పలు రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి భూ సమస్యలపై సత్వర పరిష్కారాలు చూపాలని అన్నారు. ఇక్కడ మెట్ పల్లి ఆర్డిఓ శ్రీనివాస్, మల్లాపూర్ తహసిల్దార్ గుగ్గిల రమేష్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాజేష్ తదితరులు ఉన్నారు.



## 1611 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు రూ.52 కోట్లు నిధుల విడుదలకు సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విజ్ఞప్తి

జగిత్యాల, ఆగస్టు 5, (ప్రజాజ్యోతి) : జగిత్యాల పట్టణంలోని ఇల్లు లేని నిరుపేదలకు 2008లో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని సేకరించి 4,000 మందికి ఇల్లు మంజూరు చేయగా, అందులో రెండు వేల ఇళ్లను తొలగించి గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టగా వివిధ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి కావలసిన నిధుల మంజూరు కి గాను గతంలో సీఎం రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేయగా, కలెక్టర్ ను నివేదిక కోరగా,ఇళ్ల నిర్మాణానికి రూ.52 కోట్లు అవసరమవుతాయని నివేదిక సమర్పించగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి 1611 ఇళ్ల నిర్మాణాల పూర్తి చేసేందుకు 52 కోట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయగా, సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి,వివిధ దశల్లో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని జీవన్ రెడ్డి తెలిపారు.



## మనసుతో మనసు మాట్లాడే శక్తి జీవన విజయానికి మూలాధారం

డా. గంప విజయ్ కుమార్,

ప్రొఫెసర్ ,ప్రిన్సిపాల్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫార్మసీ, కె.జి.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, హైదరాబాద్

ప్రెసిడెంట్ %-% అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసీ ఆఫ్ ఇండియాతెలంగాణ రాష్ట్ర శాఖ

ట్రెజరర్ %-% ఇండియన్ ఫార్మసిస్ట్స్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్



జగిత్యాల, ఆగస్ట్ 05, ప్రజాజ్యోతి: మనిషి జీవితాన్ని తీర్చిదిద్దే ప్రధాన శక్తి బయట ప్రపంచంలో ఉండదు. మన చుట్టూ ఉన్నవారు మన గురించి చెప్పే మాటలలో ఉండదు. అది మనలో మనం చేసే ఆత్మ సంభాషణలో నే ఉంటుంది. మనం ఇతరులతో చేసే సంభాషణ సామాజిక జీవనానికి అవసరం. కానీ మనలో మనం చేసే సంభాషణే జీవిత విజయానికి మూలాధారం.ప్రతి ఉదయం నిద్రలేవగానే మన మనసు మనతోనే మొదటి మాటాడుతుంది. "ఈ రోజు అద్భుతంగా ఉంటుంది" అని మనలో మనం పలికితే, రోజంతా ఉత్సాహం తోడుంటుంది. అదే "ఈ రోజు కూడా కష్టమే" అనిపిస్తే, రోజంతా అలసట వెంటాడుతుంది. ఈ ఒక్క భావం వల్లే మన ఆచరణ, మన ఆత్మవిశ్వాసం, మన విజయ మార్గం అన్నీ మారిపోతాయి.మనసిక శాస్త్రం చెబుతున్నది ఏమిటంటే, మన లోపల జరిగే ఆత్మసంభాషణ మన శరీరంలోని హార్మోన్లపై నేరుగా ప్రభావం చూపుతుంది. సానుకూల ఆలోచనలు డోపమైన్, ఎండోర్ఫిన్ వంటి ఉత్సాహ హార్మోన్లను పెంచుతాయి. ప్రతికూల ఆలోచనలు కార్టిసోల్ పెంచి ఒత్తిడి పెంచుతాయి. ఈ కారణంగా, మన లోపలి మాటలే మన భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి.జీవితంలో ఎప్పుడో ఒకరోజు మన గతం కళ్ళముందు కదిలే సినిమా లాగా తిరుగుతుంది. ఆ రోజున మన హృదయం ప్రశాంతంగా, సంతోషంగా ఉండాలంటే, మన లోపలి మాటలు సానుకూలంగా ఉండాలి. భారతీయ సనాతన ధర్మం కూడా ఇదే సత్యాన్ని స్పష్టం చేస్తుంది. "మనస్సేవ మనుష్యాణాం కారణం బంధ మోక్షయోః" అని ఉపనిషత్తులు చెబుతున్నాయి. మన లోపలి మాటలే బంధం సృష్టిస్తాయి, విముక్తి ఇస్తాయి.ప్రతి విద్యార్థి, ఉద్యోగి, వ్యాపారి, తల్లిదండ్రి %-% ఎవరికైనా ఈ సత్యం వర్తిస్తుంది. పరీక్షల్లో గెలవాలనుకునే విద్యార్థి, పదోన్నతి పొందాలనుకునే ఉద్యోగి, వ్యాపారంలో విజయం కోరుకునే వ్యాపారి %-% వారందరికీ వారి లోపలి స్వరం నిర్ణయాత్మకం. "నేను చేయగలను" అనే భావం ఉంటే విజయ ద్వారం తెరుచుకుంటుంది. "నేను బలహీనుడ్ని" అని అనిపిస్తే అవకాశాలన్నీ మూసుకుపోతాయి.మన జీవితాన్ని మనం చూసి ఆనందపడేలా మలచుకోవాలంటే, మన లోపలి మాటలను నమ్మకంతో, సానుకూలతతో నింపుకోవాలి. ప్రతి ఉదయం లేవగానే, రాత్రి నిద్రపోయే ముందు మనం మనలో మనం ఇలా చెప్పుకోవాలి %-%"నేను శక్తివంతుడిని. నా జీవితం అందంగా మారుతుంది. నేను ధర్మమార్గంలో నడుస్తాను. నేను విజయాన్ని సాధిస్తాను."సానుకూల ఆత్మసంభాషణే మన భవిష్యత్తుని అందంగా రంగరించి, చివరి క్షణంలో మన జీవితాన్ని చూసినప్పుడు మనం సంతోషంతో నవ్వేలా చేస్తుంది. ఇదే జీవన కళ, విజయ రహస్య తాళం చెవి.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

మల్లాపూర్ ఆగస్టు 05, ప్రజాజ్యోతి: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు మల్లాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ లో జరుగుతున్న వైద్య పరీక్షల వివరాలను,స్టాఫ్ అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించారు. ఫార్మసీ విభాగంలో అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఎంత మంది ఇన్-ఔట్ పేషెంట్ వస్తున్నారో ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఔట్ పేషంట్ లలో వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పరీక్షలు నిర్వహించాలని,రోగి లక్షణాల రికార్డు చేయాలని తెలిపారు.ముందస్తుగా వ్యాధి నిర్ధారణ జరిగితే మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కావాలని,సమయ పాలన పాటించాలని అన్నారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ వాహిని సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ఆగస్టు 8 వరకు సమీకృత కలెక్టరేట్ లో ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంపు నిర్వహణ**

**ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), ఆగస్టు 05 :** ఆధార్ అప్ డేషన్ ప్రత్యేక క్యాంపు ను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆధార్ అపడేషన్ ప్రత్యేక క్యాంపు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆధార్ కార్డు వివరాలను అప్ డేట్ చేసుకునేందుకు ప్రత్యేక క్యాంపు కలెక్టరేట్ నందు ఏర్పాటు చేశామని , ఆగస్టు 8 వరకు జరిగే ఆధార్ అప్ డేట్ ప్రత్యేక క్యాంప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆధార్ అప్ డేషన్ కోసం వచ్చే ప్రజలకు అవసరమైన వసతులు త్రాగు నీరు అందుబాటులో పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రత్యేక క్యాంపులో నూతన ఆధార్ కార్డు ఎన్ రోల్ మెంట్ ఉచితంగా జరుగుతుందని అన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ (ఫింగర్ ప్రింట్,ఐరిస్, ఫోటో) చేయడానికి 100 రూపాయల రుసుం, డేమోగ్రాఫిక్ అప్ డేషన్ బయోమెట్రిక్ అప్ డేట్ తో కలిసి చేస్తే ఉచితంగా ఉంటుందని, ప్రత్యేకంగా డేమోగ్రాఫిక్ అప్ డేషన్(అడ్రస్,మొబైల్ నెంబర్, డేట్ ఆఫ్ బర్త్,



పేరు...) 50 రూపాయల రుసుము చెల్లించాలని కలెక్టర్ అన్నారు.ఆధార్ అప్ డేషన్ కోసం నిర్ణిత రుసుము కంటే అధికంగా డిమాండ్ చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్వో(యు.ఐ.డి.ఏ.ఐ) నరేష్ చంద్ర, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్, ఈ.డి.ఎం. కవిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 11న అతిథి ఉపాధ్యాయులకు డెమో ఇంటర్వ్యూ నిర్వహణ

## ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ అంజలి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు-05:** ఆగస్టు 11న జిల్లాలోని మహాత్మ జ్యోతి బా పూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు అతిథి ఉపాధ్యాయులు అధ్యాపకులకు డెమో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ అంజలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జె.ఎల్ జువాలజీ (మహిళ), జె.ఎల్ కెమిస్ట్రీ (మహిళ), జె.ఎల్.ఇంగ్లీష్ (జనరల్), పీ.జి.టి మ్యాథ్స్ (జనరల్ మహిళ), పీ.జి.టి ఫిజికల్ సైన్స్ (జనరల్ మహిళ), పీ.జి.టి ఇంగ్లీష్ ( మహిళ), టీజీటీ ఇంగ్లీష్ (జనరల్) సబ్జెక్టు బోధించేందుకు అర్హులైన అభ్యర్థులు పీజీ బీఎడ్ పూర్తి చేసి ఉండాలని అన్నారు. ఆగస్టు 11న కరీంనగర్



జిల్లా తిమ్మాపూర్ మండలం లోగల మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల ఎల్ఎండి కాలనీ నందు ఉదయం పది గంటలకు ఆసక్తిగల అభ్యర్థులు హాజరు కావాలని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మాతా శిశు కేంద్రం, క్రిటికల్ కేర్ బ్లాక్ సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 05,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ విభాగాన్ని, మాత శిశు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం సందర్శించారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవలను, పలు సౌకర్యాలను పరిశీలించారు.క్రిటికల్ కేర్ విభాగంలోని ఐసియు, వార్డులు, ఆపరేషన్ థియేటర్ ఇతర బ్లాక్ లను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రిటికల్ కేర్ విభాగం నిర్వహణకు అవసరమైన ఆక్సిజన్ లైన్ సమకూర్చుకోవాలని, అవసరమున్న ఇతర సౌకర్యాలు, మరిన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల సేవలను మరింత విస్తృతం చేసేందుకు వైద్యులను, ఇతర సిబ్బందిని సర్దుబాటు తీసుకోవాలని అన్నారు.

**మాతా శిశు విభాగంలో సౌకర్యాలు:** కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఇక్కడ ఓపి విభాగం, స్కానింగ్ గదిని పరిశీలించారు. గర్భిణీలతో మాట్లాడి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గర్భిణీకి టీఫా పరీక్ష తప్పనిసరి అని, ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని గర్భిణీలకు తెలిపారు. ఓపి విభాగంలో ఉక్కపోత వల్ల గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున వెంటనే వీలైనన్ని ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని, వెంటిలేషన్ ఉండేలా చూడాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణలో షెడ్ నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. చెప్పులు విడిచేందుకు ప్రత్యేక ర్యాక్స్ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి, ఆర్ఎంవో డాక్టర్ నవీనా పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గట్టెపల్లి విద్యార్థులు

**సుల్తానాబాద్, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి ) :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ జావెలిన్ త్రో పోటీలకు గట్టెపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారం. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ జావలిన్ త్రో పోటీల లో గట్టెపల్లి జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల విద్యార్థులు జి హనుమంతు 14 సంవత్సరాల విభాగంలో గోల్డ్ మెడల్, జి రమాదేవి 12 సంవత్సరాల విభాగంలో సిల్వర్ మెడల్, 14 సంవత్సరాల విభాగంలోజోయా సిల్వర్ మెడల్ సాధించి 7న జనగామ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం వి. అన్నపూర్ణ, ఫిజికల్ డైరెక్టర్ ప్రణయ్, ఏ ఏ పీ సి చైర్మన్ కళ్యాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,గ్రామస్తులు అభినందించారు.



## టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**కొనరావుపేట:ఆగస్టు.5(ప్రజా జ్యోతి జ్యోతి):** టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం మండలంలోని కనగర్తి గ్రామంలో నిర్వహించరూ ఇందులోరెండు వారాలకు మించి దగ్గు,తేమడలో రక్తం పడటం ,రాత్రి పూట చెమటలతో కూడిన జ్వరం, బరువు తగ్గడం ,ఆకలి లేకపోవడం ,అలసట చిన్న పిల్లలలో ఎదుగుదల లోపం మొదలైన లక్షణాలు ఉన్నట్లయితే తేమడ శాంపిల్ సేకరించి ,పరీక్షించిన తర్వాత టీబీ అని నిర్ధారణ అయితే పూర్తిగా ఆరు నెలలు ఉచితంగా మందులు ఇవ్వబడతాయని సూచించారు అలాగే వీరి పోషకాహార నిమిత్తం 6నెలలు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున వీరి బ్యాంకు ఖాతాలో జమచేయడం జరుగుతుందని టీబీ వ్యాది పై అవగాహన కల్పించరూ ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ మెర్సీ, రషీద్ టీబీ సూపర్ వైజర్ జేత్య, ఏఎన్ఎం లు దీపికా, సంపూర్ణ,ఆశలు ,నాగరాణి, లక్ష్మీ,శ్రీలత, పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

### ఎంపీడీవో శంకర్ రెడ్డి

**కోనరావుపేట:ఆగస్టు.5(ప్రజా జ్యోతి):** తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని, తల్లిపాలలో శిశువులకు సరైన పోషకాలు లభిస్తాయని ఎంపీడీవో శంకర్ రెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని సుద్దాల నాగారం నిమ్మపెల్లి గ్రామాల్లో అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నవజాత శిశువులకు తల్లిపాలు అమృతంతో సమానం అన్నారు. తల్లిపాలన బిడ్డకు సరిపడే పోషకాలు, వ్యాధి నిరోధక శక్తి ఉంటాయన్నారు. శిశువు పుట్టిన అరగంట నుంచి గంటలోపు బిడ్డకు మొదటిసారి ముర్రిపాలు అందించాలన్నారు. తల్లిపాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అభిలాష్, అంగన్వాడీ టీచర్లు ,బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.





## దేశాయిపేటలో ఇంటింటికి బిజెపి కార్యక్రమం



**చొప్పదండి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం దేశాయిపేటలో మంగళవారం ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలబిజెపి అధ్యక్షుడు మొగిలి మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలు హామీతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండా ప్రజలను నట్టేట ముంచిందనివిమర్శించారు. నిరుద్యోగ భృతి, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహాలక్ష్మి పథకం అమలులో విఫలం అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లలో 1,60,000 కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నదని గుర్తు చేశారు. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా చిన్న సన్నకారు రైతులకు ఎంతో మేలు జరుగుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో దేశాయిపేట తాజా మాజీ సర్పంచ్ గుంట రవి, 126 బూత్ అధ్యక్షులు కనకం శ్రీనివాస్, అశోక్, ఊరెళ్ళ వెంకటేశం సుద్దాల గణేష్ పచ్చిమట్ల వెంకటేష్ కందుల తిరుపతి కళ్లెం భాస్కర్ రెడ్డి , శశిధర్ మోర ప్రభాకర్ ,గౌడుగు నరసయ్య, ఊరెళ్ళా తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**చొప్పదండి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండల కేంద్రం లోని బత్తిని రమేష్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి రు.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి గౌడ సంఘం అధ్యక్షులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్,గౌడ యువజన సంఘం అధ్యక్షులు బొడిగే గంగరాజు గౌడ్, బత్తిని ప్రశాంత్ , బొడిగే వెంకన్న, బోడిగే శ్రీనివాస్, పుదరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ విద్యార్థిని ప్రతిభ

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 05 ,ప్రజాజ్యోతి:**
స్వదేశ్ షూటింగ్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎయిర్ రైఫిల్ షూటింగ్ టోర్నమెంట్ లో భగత్ నగర్ సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థిని ఎన్.విన్మయి రెండవ స్థానం కైవసం చేసుకోని ప్రతిభ చాటారు,ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో విద్యార్థినిఎన్ .విన్మయినిచైర్మన్‌ఫాతిమా రెడ్డి అభినందించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని విద్యార్థిని ఎన్.విన్మయిని తనకు వీలైన సమయంలో ఎయిర్ రైఫిల్ నేర్చుకుంటూ ఈ అద్భుతమైన ప్రదర్శన కనబరిచినందుకు శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు,



# ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలి

- విద్యార్థులు రోజూ బడికి వచ్చేలా చూడాలి
- పాఠశాలల్లో గదులు, సౌకర్యాలు నిరుపయోగంగా ఉంటే కఠిన చర్యలు
- ఎంఈఓలు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 05,(ప్రజాజ్యోతి):**
జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ ప్రిన్సిపాళ్లు, మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు మోడల్ స్కూళ్లలో ముఖ గుర్తింపు హాజరు నమోదు శాతం పెంచాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు 85 శాతానికి తగ్గకుండా ఉండాలని, క్రమం తప్పకుండా బడికి వచ్చేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థుల హాజరు శాతాన్ని తెలియజేయాలని, రోజు పిల్లల్ని పంపించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో కల్పించిన అన్ని సౌకర్యాలు వినియోగంలో ఉండాలని, నిరుపయోగంగా ఉంచితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేజీబీవీ, మోడల్ స్కూళ్ల హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని ఆదేశించారు. హరిత విద్యాలయ రిజిస్ట్రేషన్లలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూలో కారం, నూనె మసాలా వంటి వాటిని నిర్ణీత మోతాదుకు మించి వాడొద్దని అన్నారు. మండల విద్యాధికారులు జిల్లాలోని పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలను తరచూ సందర్శిస్తూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం అమలు తీరును, నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలల్లో గదులను ఖాళీగా ఉంచరాదని, రీడింగ్, డైనింగ్, లైబ్రరీ తదితర అవసరాల కోసం వినియోగించుకోవాలని అన్నారు. గదులు, కల్పించిన సౌకర్యాలు నిరుపయోగంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రాథమిక పాఠశాల స్థాయి విద్యలో చదవడం, రాయడం, బేస్ లైన్ ఫలితాల నమోదు వంటి ఆన్లైన్ అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.




# "ఆపద మిత్ర" శిక్షణ విజయవంతం

**-3 బ్యాచులుగా 300 మందికి శిక్షణ- డిస్టిక్ రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 05,(ప్రజాజ్యోతి):**
విపత్తు సమయంలో ప్రజలను రక్షించేందుకు కరీంనగర్ జిల్లాలో మూడు బ్యాచీలుగా సుమారు 300 మందికి " ఆపదమిత్ర " శిక్షణ ఇచ్చామని, రాష్ట్రంలో మొట్టమొదటగా కరీంనగర్ జిల్లాలో శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ లో విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో ఆపదమిత్ర మూడవ దఫా శిక్షణ ముగింపు కార్యక్రమానికి డిఆర్వో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని కళాశాల విద్యార్థులు, ఎన్ సి సి వాలంటీర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 300 మంది వాలంటీర్లకు మూడు దఫాలుగా 12 రోజులు శిక్షణ ఇచ్చి విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, రోడ్డు ప్రమాదాలు తదితర ఆపద సమయాల్లో ఈ వాలంటీర్లు ముందుంటారని, ప్రజల ప్రాణాలను రక్షిస్తారని తెలిపారు. జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంతటి విపత్తునైనా ఎదుర్కొనే విధంగా ఈ శిక్షణను ఇచ్చామని తెలిపారు. మెడికల్, ఫారెస్ట్, ఎక్సైజ్, పోలీస్, సైబర్, ఫైర్, రూరల్, అగ్రికల్చర్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లు పకడ్బందీ శిక్షణ పొందారని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో విపత్తుల కారణంగా పరిస్థితులు చేయి దాటినప్పుడు వీరి శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. కఠిన శిక్షణ పొందిన ఆపద మిత్రులు అన్నివేళలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ఆపదమిత్ర వాలంటీర్ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.




# క్యూబా దేశంపై అమెరికా దేశ ఆంక్షలు ఖండించాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రవీందర్**



**కాలువ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 5:**
క్యూబా దేశంపై అమరిక దేశం విధిస్తున్న ఆంక్షలు అందరూ ఖండించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ పెల్లి రవీందర్ విజ్ఞప్తి చేశారు క్యూబాకు మద్దతుగా ఈనెల 10 వరకు జరిగే సంఘీభావ కార్యక్రమానికి అందరూ మద్దతు తెలిపారు అన్నారు అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు అంబాల లక్ష్మణ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకుల గెలుపుకు పునాదులు



**తంగళ్ళపల్లి ఆగస్టు 5 :(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండలం నర్సింహులపల్లె , మల్లాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలే... స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు పునాదులన్నారు,ప్రభుత్వం ఇస్తున్న పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,సన్న బియ్యం, రేషన్ కార్డు,ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, మహిళలకు పావలా వడ్డీ,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తో పాటు 18 నెలల్లో ప్రభుత్వంచేసిన అభివృద్ధిని-సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని కోరుతున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి , జిల్లా కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి, నేరెళ్ళ ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్ రెడ్డి, మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ , జిల్లా సీనియర్ నాయకులు అసరి బాలరాజు యాదవ్, మల్లేశం యాదవ్ , ఎడ్ల తిరుపతి, బొంగరం జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 05, (ప్రజాజ్యోతి):** వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మంగళవారం తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు నమోదు పరిశీలించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అదనపు రేషన్ ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఎవరైనా అతిగా బరువు తక్కువగా ఉంటే వారిని గుర్తించి కరీంనగర్ ఎన్ఆర్సి కేంద్రానికి రిఫర్ చేయాలని తెలిపారు. అంగన్వాడీలో ఇచ్చే డైట్ మెనూ అందరికీ కనబడే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ మందుల నిల్వలను, రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఓపి, ఐపి రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి



అందుతున్న వైద్య సేవలను గురించి అడిగితెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే మెడికల్ క్యాంపులు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** బిజెపి మహా సంపర్క్ అభియాన్ లో భాగంగ ఎల్లారెడ్డిపేటపట్టణంలో 1,72,73,74,75,76,77,78వ బూతు అధ్యక్షులు ఆధ్వర్యంలో ఇంటింటికి బిజెపి, ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షుడు. ప్రధాని నరేంద్ర మోదీ గారు చేసిన అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, వాటి ప్రయోజనాలు ప్రజలకు చెప్పేందుకు, వారి ఆశీర్వాదం తీసుకునేందుకు జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి, మండల అధ్యక్షుడు రేపాక రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో నరేంద్ర మోడీ గారు చేపట్టిన సంక్షేమ పథకాలు రైతు సంక్షేమ నారీ శక్తికి కొత్త ఉత్తేజం 33/.. శాతం రిజర్వేషన్ల కల్పన మధ్యతరగతికి జీవన సులభతరం 12.750 లక్షల వరకు ఆదాయపై సున్నా ఆదాయపన్ను అందరికీ అందుబాటులో ఆరోగ్యం ఆయుష్మాన్ భారత్ దేశ భద్రతకే



తొలి ప్రాధాన్యత ప్రపంచ ఆర్థిక శక్తి భారతదేశ సాంకేతిక యుగం పర్యావరణ మరియు సుస్థిర అభివృద్ధి పాలన పేదలకు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ యోజన పీఎం కిసాన్ యోజన బేటి బచావో బేటి పడావో సుకన్య సమృద్ధి యోజన వంటి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి కరపత్రాల ద్వారా చేరడం జరిగింది ఈ కార్యక్రమం మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి ప్రధాన కార్యదర్శి నంది నరేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మాలోత్ కిరణ్ నాయక్ ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు గంట బాలకృష్ణ గౌడ్, మారవేణి రంజిత్‌బూత్ కమిటీ అధ్యక్షులు దీటి నరసయ్య, బురక వేణు, అబ్దుల్ బాయ్, అంతర్పుల తిరుపతి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, సందుపట్ల రామిరెడ్డి మరియు నాయకులుబిపేట రమేష్, గంట చరణ్ గౌడ్, నిజామాబాద్ దినేష్, వరదవెల్లి శ్రీను మరియు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 5:** తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కారమని ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో గల రెండవ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారో కార్యక్రమాన్ని అంగన్వాడీ టీచర్ దేవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో తరలిపాలెం ఆవిష్కతను గర్భవతులకు బాలింతలకు వివరించారు. ఆశ వర్కర్ మ్యాదరి వనిత బాలింతలు మానస నవత కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ దుర్గామాతకు కుంకుమ పూజలు



**ఎల్లారెడ్డిపేట ,ఆగస్టు5 (ప్రజాజ్యోతి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ దుర్గా మాత గుడి లో శ్రావణ మాస పుత్రక ఏకాదశి సందర్భంగా ఎల్లారెడ్డిపేట శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మధు గుండయ్య శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలతో ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు, శ్రీ దుర్గా మాతకు అభిషేకం నిర్వహించి మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించుకున్నారు, పూజ కార్యక్రమాలను తిలకించడానికి వచ్చినటువంటి భక్తులకు తీర్థప్రసాదాలు పులిహోరా సిరా ప్రసాదాలను వితరణ చేశారు, శ్రీ దుర్గా మాత గుడి కమిటీ ప్రతినిధులు దుంపెన రమేష్, సద్ది లక్ష్మారెడ్డి, రావుల లింగారెడ్డి, నంది కిషన్ రావుల ముత్యంరెడ్డి , బండారి బాల్రెడ్డి, పారి పెల్లి సంజీవరెడ్డి పరుశురాములు గౌడ్, చకిలం నారాయణ మహిళ కమిటీ ప్రతినిధులు దుంపెన స్రవంతి దుంపెన వరలక్ష్మి మేఘ మమత, జ్యోతి కటిక రాజేశ్వరి, లక్ష్మి నంది ఉమా తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ దశలో ఆగిన పశువైద్యశాల

**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు: 5 (ప్రజాజ్యోతి):**గొల్లపల్లి గ్రామంలో పశువైద్యశాల నిర్మాణం అసంపూర్తిగా పనులు నిలిచి పోవడంతో పాడి రైతులు, పశువైద్యశాల సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం రోజున అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణాన్ని పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ఏళ్ళుగా కొనసాగుతున్న నిర్మాణ పనులు ఇంకెప్పుడు పూర్తి చేస్తారని ప్రశ్నించారు. పశువైద్యశాల వద్ద కనీస మౌలిక వసతులు లేక సిబ్బందితో పాటు పాడి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఆగిన నిర్మాణాన్ని పూర్తి చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేష్ బూత్ అధ్యక్షులు దాసరి పవన్ పొన్నాల వెంకటేష్ కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పిట్ల శ్రీశైలం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కిరణ్ నాయక్ వంగల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలి

### రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### గొల్లపల్లిలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పరిశీలన

**కోనరావుపేట: ఆగస్టు.5(ప్రజా జ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్దిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు. కోనరావుపేట మండలంలోని మర్తన్నపేట పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో కలకుంట్ల రమణ నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటిని త్వరితగతిన పూర్తి చేసుకుంటుండడంపై హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసు కుంటూ ఇంటిని పూర్తి చేయడంపై యజమానురాలని అభినందించినారు. ఇంటికి బేస్ మేట్, రూఫ్ లెవెల్ కింద ఇప్పటికే రూ.2 లక్షలు లబ్దిదారు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని వెల్లడించారు. ఆర్ సీ లెవెల్ పూర్తి అయినందున (మూడవ) చివరి చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.తన భర్తకు కంటి సమస్య ఉందని, ఆదుకోవాలని రమణ కలెక్టర్ కు విన్నవించారు. రమణ భర్తకు సిరిసిల్ల పట్టణంలోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిలో వైద్యం చేయించాలని అధికారులకు సూచించారు





# అర్బన్ బ్యాంక్ పరువు దెబ్బతీయొద్దు

**కక్షపూరిత ఆరోపణలు**

**ఎంక్వైరీ జరగకుండా సభ్యత్వాలు రద్దు చెల్లదు**

**గతాన్ని మరిచి, అభివృద్ధికి కృషి చేయండి**

**బ్యాంక్ గౌరవాన్ని కాపాడదాం**

**విలాస్ రెడ్డి ఆరోపణలు నిరాధారమన్న మాజీ పాలకవర్గం**

**మాజీ చైర్మన్ రాజశేఖర్**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 05, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ అర్బన్ బ్యాంక్ పీఏసీ కమిటీ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు బ్యాంక్ పరువును దెబ్బతీసే విధంగా ఉన్నాయని, అవి పూర్తిగా నిరాధారమైనవని మాజీ చైర్మన్ కర్ర రాజశేఖర్ రెడ్డి మండిపడ్డారు. మంగళవారం తారక్ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.2007 నుంచి 2017 వరకు చెయర్మన్‌గా, 15 మంది సభ్యులతో పాలకవర్గంగా పనిచేశామని గుర్తు చేసిన రాజశేఖర్ రెడ్డి, తమ పాలనపై ఇప్పుడెందుకు ఆరోపణలు చేస్తున్నారని ప్రశ్నించారు. గత నెల 27న జరిగిన జనరల్ బాడీ మీటింగ్ కోరమ్ లేకుండా వాయిదా పడిందని, ఈ నెల 3న మరోసారి 208 మంది సభ్యులతో సమావేశం పెట్టినా అదే పరిస్థితి ఎదురైందని తెలిపారు. సహకార చట్ట ప్రకారం ఈ సమావేశాలకు చట్టబద్ధత లేదని స్పష్టం చేశారు.తమపై ఇప్పటివరకు ఎలాంటి చట్టబద్ధమైన విచారణ కూడా జరగలేదని, ఎనిమిదేళ్లుగా ఎంక్వైరీ లేదు అని పేర్కొన్నారు. బ్యాంకులో ఓవర్‌రైటింగ్ జరిగిందన్న ఆరోపణలకు తాము బాధ్యులు కాదని, మెంబర్షిప్ బుక్స్ సీఈఓ వద్ద ఉంటాయని తెలిపారు. అప్పుడు పనిచేసిన రాజారాం రెడ్డి అనే సీఈఓపై తాము చర్యలు తీసుకున్నామని, ఆయన కోర్టు ద్వారా తిరిగి ఉద్యోగంలోకి వచ్చారని వివరించారు.2017 లో ఇచ్చిన సభ్యత్వాల విషయంలో అప్పట్లో అకౌంట్ ఉన్నవారికే ఇవ్వాలనే నిబంధన లేదని, ఏ సభ్యుడికైనా ఇవ్వొచ్చని తేల్చిచెప్పారు. నోటీసు ఇవ్వకుండా తమ సభ్యత్వాలు రద్దు చేయడాన్ని ఖండించారు. 1982లో బ్యాంక్ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటినుండి 25 ఏళ్లలో 24 కోట్లు మాత్రమే డిపాజిట్ కాగా, తమ పాలనలోనే 60 కోట్ల డిపాజిట్లు వచ్చాయని వివరించారు. 2017 తర్వాత 8 ఏళ్లలో కేవలం 10 కోట్లు మాత్రమే పెరిగాయని తేల్చిచెప్పారు. విలాస్ రెడ్డికి మా మెంబర్షిప్ రద్దు చేసే హక్కు లేదు. కోర్టు ఆర్డర్ వస్తే అక్కడ తేల్చుకుంటాం. గతంలో ఓడి మళ్లీ రాజకీయ కక్షతో ఆరోపణలు చేయొద్దు. బ్యాంక్ అభివృద్ధికి సహకరించండి అని హితవు పలికారు. వ్యక్తిగత రాజకీయాలకంటే బ్యాంక్ భవిష్యత్తే ముఖ్యమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ పాలక వర్గం సభ్యులు బా శెట్టి కిషన్ ,వరాల జ్యోతి, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

**తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యం .......సూపర్వైజర్ సుస్మిత**

**తంగళ్ళపల్లి ఆగస్టు 5:(ప్రజా జ్యోతి):**తంగళ్లపల్లి మండలం అంకిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ సీ డీ ఎస్ సూపర్ వైజర్ సుస్మిత హాజరై మాట్లాడుతూ తల్లి పాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు మొదటి వారంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బిడ్డ పుట్టగానే గంటలోపు ముర్రుపాలు పట్టాలని, ముర్రుపాలలో పుట్టినబిడ్డకు కావలసిన పోషకాలు అందుతాయన్నారు. అలాగే 6నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే పట్టాలని, ప్రతి బిడ్డకి కనీసం 2 సంవత్సరాల వరకు తల్లి పాలు పట్టాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లావణ్య, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ మేఘమాల, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# కాలేశ్వరం పై అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు బిఆర్ఎస్ డ్రామాలు

**జస్టిస్ ఘోష్ నివేదికపై చర్చకు సిద్ధమా**

**స్థానిక ఎన్నికలపై లబ్ధి కోసం ప్రభుత్వం పై నిందలు**

**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ అండ్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి**



**గోదావరిఖని , ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** కాలేశ్వరంపై జస్టిస్ పిసి ఘోష్ ఇచ్చిన నివేదికపై టిఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా అని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ అండ్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సవాల్ విసిరారు.మంగళవారం గోదావరిఖని తిలక్ నగర్ సెంటర్ లోని కాంగ్రెస్ పార్టీ 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎండీ ముస్తఫా నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కన్నెపల్లి పంప్ హౌజ్ వద్ద బిఆర్ఎస్ నేతలు మళ్లీ పాత డ్రామాలను ఆడే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.పదేళ్ల పాటు అధికారంలో ఉండి కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రూ.లక్షల కోట్లు అవినీతికి పాల్పడ్డ గులాబీ నేతలు మళ్లీ ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రాజెక్ట్‌లో ఏర్పడిన అనేక లోపాలను దేశంలోనే నిపుణులైన ఎన్ డి ఎస్ ఏ వెల్లడించిందని గుర్తు చేశారు.జస్టిస్ ఘోష్ ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసి బీఆర్ఎస్ అవినీతి ప్రజలకు బహిర్గతం చేస్తామని స్పష్టం చేశారు.ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్ జిల్లాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా రైతులకు ఎంత సాగునీరు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు ఖచ్చితంగా చెప్పగలరా అని ప్రశ్నించారు.కన్నెపల్లి వద్ద బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రులు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని,కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నీటిని ఇవ్వాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఎందుకు మాట్లాడలేదన్నారు.కేబినెట్ లో బీఆర్ఎస్ చేసిన అవినీతి ని బట్టబయలు చేసినమని పనిగట్టుకొని కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అక్షేపించారు.స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందాలని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని,కాంగ్రెస్ పార్టీ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికి పటిష్టంగా ఉన్నాయని గుర్తు చేశారు.10 ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించి ఆర్థిక సంక్షోభం సృష్టించిన ఘనత బిఆర్ ఎస్ కే దక్కిందని ఎద్దేవా చేశారు.తమ ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు.కేవలం 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా పథకంగా పంపిణీ,రెండు లక్షల రైతులకు రుణమాఫీ,మద్దతు ధరతో పాడి ధాన్యం కొనుగోలు,సన్నల కోసం ప్రతి క్వింటాల్‌కు రూ.500 బోనస్ వంటి అనేక పథకాలతో రైతు క్షేమానికి అంకితమై ఉన్నామని తెలిపారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి,మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి,పీసీసీ సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్,పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్,నాయకులు బొమ్మక రాజేష్,సింహాచలం,పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధూళికట్ట సతీష్,నాయకులు మంద రమేష్,డేవిడ్,నర్సోజీ,మట్ట శివ,ఓంకార్,సాజిద్ పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలను నేసేది పద్మశాలీయులే



**గోదావరిఖని , ఆగస్టు 5(ప్రజా జ్యోతి) :** మగ్గంపై చేనేత వస్త్రాలను నేచేది పద్మశాలియులే అని పద్మశాలీ మగ్గంతోచేనేతవస్త్రాలుతయారీదారులుపేర్కొన్నారు.మంగళవారం మార్కండేయ కాలనీలోని పద్మశాలి సేవా సంఘం కమ్యూనిటీ హాల్ భవనంలో చేనేత మగ్గం తయారీ ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9న రాఖీ పౌర్ణమి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో చేనేత మగ్గం అల్లికలతో పద్మశాలి చరిత్రపై ఇప్పటి తరానికి తెలుపడానికి రథయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు.గతంలో పద్మం దారాలను తీసి వస్త్రాలను తయారు చేసిన చరిత్ర ఈ మగ్గానికి ఉందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత మగ్గం నిర్మాణ కర్తలు,మగ్గం తయారీ పద్మశాలీ నేతన్నలు బండి రాజన్న,తాటికొండ రాజమౌళి,వాసాల నంబయ్య,గూడెల్లి వెంకటి పరికిపండ్ల రామస్వామి,పద్మశాలి సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బండారి రాజమల్లు,బూర్ల దామోదర్,పోపా అధ్యక్ష కార్యదర్శులు వడ్డేపల్లి దినేష్,ఆర్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీవన్ లో కార్మికుల సమస్యలపై సమీక్ష



**గోదావరిఖని , ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** ఆర్జి1 ఏరియా పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన పలు విషయాల పై సంక్షేమాదికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మంగళవారం ఆర్జీ1 జిఎం కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి పర్సనల్ అధికారులు,సంక్షేమాదికారులు హాజరయ్యారు.ఏరియాలోని గనులు,డిపార్ట్ మెంట్స్ లలో పని చేస్తూ గైర్హాజర్ ఉద్యోగులు,సిఎంపిఎఫ్ నామినేషన్లు పెండిగ్,కారుణ్య నియామక ఉద్యోగాలు,టర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపులపై తదితర అంశాలపై అన్ని గనుల సంక్షేమాదికారులతో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సమీక్షించారు.ఆర్జి1 ఏరియాలోని కార్మికులకు సంబందించిన పలు అంశాల పై చర్చించారు.పదవి విరమణ పొందిన ఉద్యోగుల టర్మినల్ బెన్ ఫిట్స్ చెల్లింపు,పెన్షన్ సంబంధిత సమస్యలు ట్రాన్స్ ఫర్,విధులకు గైర్హాహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు,హాజరు శాతం పెంచుటకు చేపట్టవలసిన ప్రణాలికలు,సి.ఏం.పి.ఎఫ్ నామినేషన్స్,కారుణ్య నియమకాలు,క్వార్టర్ అలాట్ మెంట్,కోర్ట్ కేసుల వివరాలు,బదిలీలకు సంబందించిన ఆర్జీ.1 లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన,ఉద్యోగులకు సంక్షేమ సదుపాయాలు,బెన్ ఫిట్స్ పై చర్చించారు.ఈ సమావేశంలో డివై పి.యంవేణు,సీనియర్‌పి.ఓలుశ్రావణ్‌కుమార్,హనుమంతరావు,ఫిరోజ్‌ఖాన్,సంక్షేమఅధికారులురవీంధర్,గణేశ్,నాగరాజు,శ్రీనివాస్ ,సాయి నిహాల్ పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులతో వెళుతున్న ఆటో బోల్తా

**- ఒక విద్యార్థికి కాలువిరిగి తీవ్ర గాయాలు - పలువురికి స్వల్ప గాయాలు - ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థి**





**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలకు విద్యార్థులను తీసుకు వెళుతున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒక విద్యార్థి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. మరికొందరు విద్యార్థులు స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని స్థానిక అశ్విని ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స లు అందిస్తున్నారు. స్వల్పంగా గాయపడ్డవారికి ప్రాథమిక చికిత్సలు అందించి ఇళ్లకు పంపించగా కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డ విద్యార్థిని ఆసుపత్రిలో వైద్యులు అడ్మిట్ చేసి వైద్య చికిత్సలు అందిస్తున్నారు. బొప్పాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థులను ఎల్లారెడ్డిపేట లోని శ్రీచైతన్య, విజ్ఞాన్ పాఠశాలలకు తీసుకు వెళుతున్న ఆటో శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థులను దింపి విజ్ఞాన్ స్కూల్ లో విద్యార్థులను తీసుకు వెళుతుండగా అటో అదుపుతప్పి బోల్తా పడింది. విద్యార్థులతో వెళుతున్న ఆటో బోల్తా పడ్డట్లు గుర్తించిన స్థానికులు ఆటోను లేపి విద్యార్థులను ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒక విద్యార్థి కాలు విగినట్లు గుర్తించి కుటుంబ సభ్యులకు, విద్యా, వైద్య శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని జిల్లా వైద్య శాఖ అధికారిని ఎస్. రజిత, జిల్లా విద్యాధికారి వినోద్, మండల విద్యాధికారి జి.కృష్ణహరి, టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య, ఫ్యాక్స్ చైర్మెన్ జి.కృష్ణారెడ్డి, పలువురు బీజేపీ, బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి

**– బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు.**



**సుల్తానాబాద్, ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు అన్నారు మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరైన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు సుల్తానాబాద్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు, ఎల్లంపల్లి ప్రాజెక్టులో జరిగిన అవినీతి అక్రమాలు నాణ్యత పై రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ విచారణ కోరితే, పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు బయటకు వస్తాయని తెలిపారు. గతంలోనే బిజెపి పార్టీ ఎల్లంపల్లి ప్రాజెక్టు అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశామని రామచంద్రరావు గుర్తు చేశారు. నాణ్యత లోపంపై కూడా రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ దర్యాప్తు జరిపించవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కాళేశ్వరం అవినీతి అక్రమాలపై ఎలాంటి ప్రస్తావన రాలేదని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన జీవో ప్రకారం సిబిఐ దర్యాప్తు చేసే అధికారం లేదని, ఒకవేళ ప్రభుత్వం జీవోను రద్దు చేసి సిబిఐ దర్యాప్తు చేయాలని కోరితే భారతీయ జనతా పార్టీ కూడా మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలుచిన్న మైల్ అంజిరెడ్డి, మల్క కొమురయ్య, మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాసి పేట లింగయ్య, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, పెద్దపల్లి పార్లమెంటు నాయకులు గోమాసే శ్రీనివాస్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, కన్నం అంజయ్య, నారాయణస్వామి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్, మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల మల్లేశం, ఓ బి సి జిల్లా అధ్యక్షులు చాత్రాజ్ రమేష్, మండల బిజెపి అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు, సామాజిక వేత్త బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, నాగుల మల్యాల తిరుపతి, బిజెపి నాయకులు కామని రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, గజ బింకర్ పవన్, గుడ్ల వెంకటేష్, చిట్టవేణి సదయ్య, పల్లె తిరుపతి, ఎల్లంకి రాజన్న, కొమ్ము తిరుపతి యాదవ్, భాగ్యలక్ష్మి, వనజ, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కేజీ విల్ ట్రాక్టర్ను సీజ్ చేసిన ఎస్ఐ వెంకటేష్



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 5:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెద్దంపేట్ గ్రామానికి చెందిన జక్కుల కుమార్ ట్రాక్టర్ కేజీ విల్తో నడిపిస్తుండగా బ్లు కోల్టు సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా ట్రాక్టర్ కేజీవీల్ తో రోడ్డుపైనడిపిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు ఈ ట్రాక్టర్ ను తహసిల్దార్ కు అప్పగించ నున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి ఘనంగా స్వాగతం పలికిన నాయకులు



**సుల్తానాబాద్, ఆగస్టు 5(ప్రజా జ్యోతి):** బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన ఎన్ రామచంద్రరావు పెద్దపల్లి జిల్లా కేంద్రం ఎంబి, గార్డెన్ లో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరుకాగా, సుల్తానాబాద్ పట్టణంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్దఘన స్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం. జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, సామాజికవేత్త బిజెపి నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును గజమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నేత మీస అర్జున్ రావు తోపాటు బిజెపి జిల్లా కార్యదర్శి, సౌదరిమహేందర్ యాదవ్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, నాగుల మల్యాల తిరుపతి, చాత్రాజ్ రమేష్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలకు వివేకానంద విద్యార్థులు




**సుల్తానాబాద్, ఆగస్టు 5 ( ప్రజా జ్యోతి):** రాష్ట్రస్థాయి జావలిన్ త్రో పోటీలకు వివేకానంద పాఠశాల, కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు వివేకానంద విద్యాసంస్థల యజమాన్యం పేర్కొన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 2న జరిగిన పెద్దపల్లి జిల్లాస్థాయి అథ్లెటిక్ జావలిన్ త్రో పోటీలో విజ్ఞ, సంజన, మనోజ్ కుమార్, శ్రీజ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సిల్వర్ మెడల్ సాధించారు. ఆగస్టు 7న జనగాం లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ జావలిన్ త్రో పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ఎంపిక పట్ల వివేకానంద విద్యాసంస్థల డైరెక్టర్ భూసారపు రవీందర్, చైర్మన్ భూసారపు బాలకిషన్, డైరెక్టర్ ఉమారాణి, సుజాత అభినందన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి. సాయికుమార్ హర్షం వ్యక్తం చేసి మనోజ్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేముల కిరణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్, వైస్ ప్రిన్సిపాల్ రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు ఇక్బాల్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పేద విద్యార్థి ఉన్నత చదువు కొరకు ఆర్థిక సాయం అందించిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్

సుల్తానాబాద్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): నిరుపేద కుటుంబానికి చెందిన లారీ డ్రైవర్ కొడుకు ఉన్నత విద్యను చదివించలేక ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టలాడుతున్న విద్యార్థికి అండగా నిలిచిన తాళ్ల పెల్లి మనోజ్ గౌడ్ వివరాలకు వెళితే



సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల గ్రామానికి చెందిన వీరస్వామి అనే లారీ డ్రైవర్ గత కొన్ని సంవత్సరాల నుండి లారీ నడుపుతూ వారి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు వారి కుమారుడు అవినాష్ ఉన్నత విద్యను చదివించేందుకు ఆర్థిక సోమత లేక అప్పులు పుట్టక ఇబ్బందులకు గురయ్యారు వెంటనే తాళ్ల పెల్లి ఆగయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ ను సహాయం కోరగా వెంటనే స్పందించి మంగళవారం కరీంనగర్ లోని ప్రైవేట్ ఇన్స్టిట్యూట్ లో మేనేజ్మెంట్ల మాట్లాడి 50% రాయితీ ఇప్పించి 50% తన సొంత డబ్బులను అందించి అండగా నిలిచారు అడగగానే కాదనకుండా సాయం చేసిన తాళ్లపల్లి మనోజ్ గౌడ్ కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## కరీంనగర్‌లో భర్తను హత్య చేయించిన భార్య

**వివాహేతర సంబంధమే హత్యకు కారణం**

**హత్య కేసును ఛేదించిన రూరల్ పోలీసులు**



కరీంనగర్ క్రైం, ఆగస్టు 05 ,ప్రజాజ్యోతి: కట్టుకున్న భర్తను తన ప్రియుడితో ఓ మహిళ హత్య చేయించిన ఘటన కరీంనగర్ లో చోటు చేసుకుంది,కరీంనగర్ నగర శివారులోని బొమ్మకల్ ఫ్లైవర్ వద్ద రైల్వే ట్రాక్ పక్కన జులై 29న జరిగిన హత్య కేసు మిస్టరీని కరీంనగర్ రూరల్ పోలీసులు ఛేదించారు.మంగళవారం రూరల్ పోలీస్ స్టేషన్ లో కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం,రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి వివరాలను వెల్లడించారు,సుభాష్ నగర్ కు చెందిన ఐలవేణి సంపత్ (45) జులై 29న హత్యకు గురయ్యాడు,ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణమని దర్యాప్తులో తేలిందన్నారు.ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.దర్యాప్తులో భాగంగా మృతుడి భార్య ఐలవేణి రమాదేవి (38)పై పోలీసులకు అనుమానం రావడంతో ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు.రమాదేవికి కిసాన్ నగర్ కు చెందిన కర్రె రాజయ్య (50) తో వివాహేతర సంబంధం ఉంది.భర్త సంపత్ మద్యానికి బానిస కావడంతో తరచూ రమాదేవిని కొట్టేవాడు.దీంతో విసిగిపోయిన రమాదేవి, రాజయ్య, తన దూరపు బంధువైన కీసరి శ్రీనివాస్ (35)లతో కలిసి సంపత్‌ను హత్య చేయాలని ప్లాన్ వేసింది.ప్లాన్ ప్రకారం రాజయ్య, శ్రీనివాస్ కలిసి సంపత్‌ను బొమ్మకల్ ఫ్లైవర్ వద్దకు రమ్మని చెప్పి, అక్కడ మద్యం తాగారు. సంపత్ పూర్తిగా మత్తులోకి వెళ్లిన తర్వాత, రమాదేవి ఫోన్ చేసి అతడిని చంపమని చెప్పింది. రమాదేవి ఆదేశాల మేరకు రాజయ్య, శ్రీనివాస్ తమ వెంట తెచ్చుకున్న గడ్డి మందు (హెర్బిసైడ్)ను సంపత్ చెవిలో పోసి హత్య చేశారు. సంపత్ చనిపోయాడని నిర్ధారించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఆ తర్వాత, రమాదేవి, రాజయ్య, శ్రీనివాస్ ముగ్గురూ కలిసి సంపత్ కోసం వెతుకుతున్నట్లు నటించారు. చివరికి సంపత్ మృతదేహం ఉన్న ప్రాంతాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు.హత్యకు ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్లు, మూడు సెల్ ఫోన్లను, మద్యం బాటిళ్లు , గడ్డి మందు (హెర్బిసైడ్) డబ్బాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసు దర్యాప్తులో చాకచక్యంగా వ్యవహరించిన కరీంనగర్ రూరల్ పోలీసులు,సీఐ నిరంజన్ రెడ్డి,ఎస్సై లు తాండ్ర నరేష్,లక్ష్మా రెడ్డి,వారి బృందాన్ని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం అభినందించారు.

# ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు కలెక్టర్

**యూరియా అతి వినియోగంతో కలిగే నష్టాల పై రైతులకు వివరించాలి**

**జిల్లాలో ఎరువులకు కొరత లేదు కోనరావుపేటలో పలు ఎరువులు, పురుగు మందు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ**

కోనరావుపేట:ఆగస్టు.5(ప్రజా జ్యోతి): ఎరువులు, పురుగు మందుల దుకాణాల నిర్వాహకులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హెచ్చరించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణం, గౌరీ శంకర్ ఫెర్టిలైజర్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ సెంటర్లు, గోదాములలో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతుల అవసరాలకు అనుగుణంగా అందుబాటులో ఉండాలని రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియా బస్తాలను ముందుగానే తెప్పించి అందుబాటులో ఉంచలని సూచించారు. రైతులు ఎన్ని ఎకరాల్లో సాగు చేస్తున్నారో దానికి అనుగుణంగా ఎరువులు అందుబాటులో ఉంచాలని,యూరియా



అధిక వాడకం వలన కలిగే నష్టాలను రైతులకు వ్యవసాయ అధికారులు, దుకాణాల నిర్వాహకులు వివరించాలని ఆదేశించారు.యూరియాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై వివరించాలని తెలిపారు. జిల్లాలో యూరియా కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక వేళ యజమానులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని,సీసీ టీవీ కెమెరాలు లేని గోదాములలో వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నరూ

# ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు

చొప్పదండి, ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం వేడుకల్లో భాగంగా స్వామివారికి పుస్తె మట్టెలు పట్టు వస్త్రాలు మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొని వచ్చారు. అనంతరం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ వేడుకలను వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు .స్వామివారి కల్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు .కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, గౌరవాధ్యక్షుడు గొల్లపల్లి శ్రావణ్ కుమార్, ఉపాధ్యక్షుడు యన్న మునీందర్,నలుమాచు రామకృష్ణ, కత్తి రమేష్, పోరండ్ల భాస్కర్ ,పూసాల భూమేష్ ,పిట్టల మల్లేశం, గుర్రం సమ్మర్ రెడ్డి ,పిల్లి



సాయి చందు, చల్ల శివారెడ్డి ,చీకట్ల లచ్చయ్య ,డోలక్ రాజు , శెట్టిపల్లి దామోదర్, పోతురాజు, శేఖర్,పూదరి లక్ష్మయ్య, పూదరి రాములు, గోపాల్ రెడ్డి, అలస లక్ష్మీనారాయణ, పిట్టల సత్యం వడ్లకొండ శ్రీనివాస్ ,యామ రమేష్ మహేష్ ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

**కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణలో మార్పు రాలే.. బతుకులు మారలే.**

**బిజెపి నేతలు నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర.**

కరీంనగర్ బ్యూరో, ఆగస్ట్ 05, (ప్రజాజ్యోతి) : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని , గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని బిజెపి తిమ్మాపూర్ మండల ఇన్చార్జ్ నరహరి లక్ష్మారెడ్డి , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జడ్పీటీసీ ఎన్నికల కన్వీనర్ బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి, రేణిగుంట గ్రామంలో హర్ ఘర్ బిజెపి (ఇంటింటికి బిజెపి ) ప్రోగ్రామ్ శక్తి కేంద్ర ఇన్చార్జి గడ్డం అరుణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా హాజరైన నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర లు ఇంటింటికి పంపిణీ చేసే బిజెపి కరపత్రాన్ని ఆవిష్కరించి కొత్తపల్లి, రేణిగుంట లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందన్నారు. గ్రామీణ రహదారులు, మురికి కాలువలు, స్మశాన వాటికలు, వీధి దీపాలు , ఇళ్లకు మంచినీటి సరఫరా,, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల జీవనోపాధి మెరుగుపరచడం కోసం మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసి అందరి ఆకలి తీరుస్తుంది బిజెపి యే అన్నారు. అన్నదాతకు అండగా మోడీ ప్రభుత్వం నిలిచిందని, అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ సబ్సిడీలను అందిస్తుందని, పండించిన ప్రతి గింజనుకుంటూ, గిట్టుబాటు ధర కల్పించిన ఘనత మోడీ



ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే కట్టెల పొయ్యి నుండి మహిళలకు విముక్తి కల్పిస్తూ ఉజ్వల యోజనతో గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తుంది మోడీ ప్రభుత్వమేనన్నారు. ముఖ్యంగా యువత భవిత కోసం బిజెపి బాటలు వేసిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను దారుణంగా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉందని ఘాటుగా విమర్శించారు. నెరవేర్చని హామీలు, గ్యారంటీలు, అవినీతి విధానాలు, అసమర్థ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, పేదలు , అన్నగారిన వర్గాల పట్ల కాంగ్రెస్ సర్కార్ పాలనలో కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు తమ్మనవేని రాజయాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొయ్యడ.శ్రీనివాస్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్ అన్నాడి రమణారెడ్డి బూత్ అధ్యక్షులు సుద్దాల సతీష్, కాల్వ శ్రీనివాస్, జంగా సునీల్ రెడ్డి మరియు కుంభం శ్రీనివాస్,గడ్డం లక్ష్మణ్, పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ఆశా డే



**కొడిమ్యాల,ఆగస్ట్ 05,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్ పాల్గొని పలు సూచనలు చేశారు. కాలానుగుణంగా సంక్రమించే వ్యాధులు,లార్వా సర్వే ప్రతి రోజు నిర్వహించాలన్నారు. టిబిఎంబి సర్వే నిర్వహిం చడం ద్వారా వ్యాధిగ్రస్తులను గుర్తించి తగిన చికిత్స అందించి ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు నరేష్,పరమేశ్వరి,సిహెచ్ఓ రాజశేఖర్,ఏఎన్ఎం లు,ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు


**కోరుట్ల ఎస్ఐ చిరంజీవి**

**కోరుట్ల ఆగస్ట్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**

నిషేధిత గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అని కోరుట్ల ఎస్ఐ చిరంజీవి పేర్కొన్నారు ఈ మేరకు కోరుట్ల పట్టణంలో వెటర్నరీ కాలేజ్ దగ్గర ఒక వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నారని సమాచారం మేరకు ఎస్సై చిరంజీవి వారి సిబ్బంది తో వెటర్నరీ కాలేజ్ దగ్గర తనిఖీ చేస్తుండగా కోరుట్ల అర్బన్ కాలనీ కి చెందిన ఫయాజ్ ఉర్ రహమాన్ ని అదుపులో తీసుకొని విచారించగా అతని వద్ద సుమారు 150 గ్రాముల గంజాయి, సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని రిమైండ్ కు తరలించడం జరిగింది. మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు గంజాయిని విక్రయించిన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## చెట్టును ఢీకొన్న కారు డ్రైవర్ మృతి





**కోరుట్ల,ఆగస్ట్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల మండలంలోని అయిలాపూర్ గ్రామశివారులో విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కారుచెట్టును ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అయిలాపూర్ గ్రామానికి చెందిన బొల్లెపల్లి శ్రీనివాస్, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి దైవదర్శనానికి వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం తెల్లవారుజామున కారు అదుపుతప్పి రోడ్డుకు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ గాడి పెల్లి నరేష్ (36) అక్కడికక్కడే మృతిచెందగా,శ్రీనివాస్ అతని భార్య సుజాత అలాగే కుటుంబ సభ్యులకు తీవ్రగాయాలు కాగా స్థానిక ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లాలోని జర్నలిస్టుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాస్ హామీ

**రాయికల్ ఆగస్టు 5 (ప్రజాజ్యోతి)** మంగళవారం రాయికల్ పట్టణంలోని మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో జేవీసీ ఆధ్వర్యంలో ఐజేయు నూతన జిల్లా కార్యవర్గానికి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చీటి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం ఆరోగ్య కార్డులు బీమా వంటివి అందించేందుకు కృషి చేస్తానన్నారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే వారధిలా పనిచేస్తున్నారు. కానీ వారి సమస్యలు మాత్రం ఇంకా పరిష్కారం కావడం లేదు వాటిని అధికారులకు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను అని అన్నారు. రాయికల్‌కి చెందిన జర్నలిస్టులు ఐక్యతతో ఉన్నందుకు అభినందించిన ఆయన ఇతర ప్రాంతాల్లో కూడా ఇది ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి ఉపాధ్యక్షులు గద్దల హరికృష్ణ అల్లె రాము సంయుక్త కార్యదర్శి గుర్రం చంద్రశేఖర్, కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి ఇందూరి నరేష్ బూరం లక్ష్మణ్ పెరంబుదూరు శ్రీకాంత్ రాయికల్ ప్రెస్ జేవీసీ అధ్యక్షుడు వాసరి




రవి ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్ ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్ సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్ సాంస్కృతిక కార్యదర్శి డాక్టర్ ఏ.ఎం. రాజు రెడ్డి సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకర్ ముజాఫర్ బొంగోని శ్రీనివాస్ ఎనుగంటి రవి సింగని శ్యాంసుందర్ వాసం లింబాద్రి జేవీసీ ప్రెస్ క్లబ్ సభ్యులు కల్లెం శ్రీనివాస్, మాణిక్యం గంగాధర్ అనుపురం లింబాద్రి గౌడ్ ఇమ్మడి విజయ్ సంజీవ్ భీమ్ రాజ్ శంకర్ నరేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య యాజమాన్యం పై చీటింగ్ కేసులు నమోదు చేయాలి

**- జగిత్యాలలో అనుమతులు ఇస్తే ఉద్యమిస్తాం - డీఈవో కి ఏఐఎస్ఎఫ్ నేతల ఫిర్యాదు**

**జగిత్యాల టౌన్,ఆగస్టు 5, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లాలో సోమవారం రోజు ఏఐఎస్ఎఫ్ నేతల ఫిర్యాదు నేపథ్యంలో ఎంఇఒ చంద్ర కళ పాఠశాల సీజ్ చేయించడం యావత్ విద్యార్థుల తల్లితండ్రులు కనువిప్పు కలిగిస్తుందని అట్లాగే శ్రీ చైతన్య యాజమాన్యానికి చెంప పెట్టు అని భవిష్యత్ లో పేద విద్యార్థుల తల్లిదండ్రులను మోసపోకుండా ఎలాంటి అనుమతులు ఇవ్వద్దు ఎందుకనగా విద్యార్థులకు సరిపడ గదులు గ్రౌండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లేదు లిఫ్ట్ పని చేయడం లేదు ఆటస్థలం లేదు పక్కనే మజీద్ కూడా ఉంది ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నాయి. బరువెక్కిన బ్యాగులతో విద్యార్థులు 4 ఫ్లోరులు పైకి ఎక్కాలంటే ఎలా తల్లితండ్రుల కమిటీలు ఉండాలన్న నిబంధన ఉన్నపటికీ ఇవేవీ పట్టించుకోకుండా బేషరతుగా ఎటువంటి అనుమతులు లేకుండా 1 సంవత్సరం నుండి నడిచి పేద విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వస్తున్నారనీ తక్షణమే స్పందించి చీటింగ్ కేసులు నమోదు చేయాలి అని జిల్లా విద్యశాఖ అధికారి కె.రాము కి ఫిర్యాదు చేశారు. తమరు




అనుమతులు అందిస్తే మేము మిగతా విద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు భరత్ రామచంద్ర సంజయ్ ప్రేమ్ కుమార్ అసిఫ్ నరేష్ పార్థు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లైవ్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**జగిత్యాల రూరల్ ,ఆగస్టు05,(ప్రజాజ్యోతి)**



తెలంగాణ భవన్లో హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు పై లైవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న సందర్భంగా జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున లైవ్ టెలికాస్ట్ చేస్తే ప్రజలకు నిజాలు తెలుస్తాయని అనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కుట్ర తో కరెంట్ కట్ చేసిన జగిత్యాల జిల్లా అధికారులు,దీనికి నిరసనగా రోడ్డు పై బైఠాయించి సెల్ ఫోన్లో కాళేశ్వరం ప్రాజెక్టు లైవ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను చూస్తూ నిరసన తెలియజేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిజాలు తెలుస్తాయనే భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు కట్ చేసిందని



అన్నారు. అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి తొత్తులుగా పని చేస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల్లో రాని కరువు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలా వచ్చింది అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం లో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టి అన్ని సిద్ధం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం మోటర్లు ఆన్ చేసే పరిస్థితిలో లేదని అన్నారు. అబద్ధపు అనే పునాదుల మీద కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అసాధ్యం అనే పనులను సుసాధ్యం చేసిన నాయకుడు కేసీఆర్ గారాని అలాంటి నాయకుడిపై ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ ప్రజల గుండెల్లో ఉన్నారని అన్నారు. 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు మరిచి కెసిఆర్ ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారు అని అన్నారు. ఇన్ని సంవత్సరాలు ఎస్సారెస్పీ కెనాల్ లో సమయానికి నీళ్లు వస్తే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎందుకు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కూడా ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

# అయ్యా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ 5 రూపాయల అన్నపూర్ణ క్యాంటీన్ ఎక్కడ

**- అబద్ధాలు మానుకోని, అభివృద్ధికి సహకరించండి**

**- యూత్ కాంగ్రెస్ నాయకులు**



**కోరుట్ల ఆగస్ట్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**
గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పల్లెల నుంచి పట్టణాలకు వచ్చి వ్యాపార చేసుకునే వారి కోసం అన్నపూర్ణ క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేశారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని చెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఎన్నికల ముగిశాక ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఐదు రూపాయల భోజనం అన్నపూర్ణ క్యాంటీన్ ను ఎందుకు మూసివేశారని యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. ఈ ఐదు రూపాయల భోజనం తింటున్నది తెలంగాణ ప్రజలే కదా ఇతర రాష్ట్రాల ప్రజలు కాదు కదా. ఎందుకు బంద్ చేశారో సమాధానం చెప్పాలన్నారు. కేవలం రాజకీయ లబ్ధి కోసమే ఐదు రూపాయల భోజనం పథకాన్ని ప్రారంభించి ఎన్నికల ముగిసాక మూసి వేయించారన్నారు దీనిని ప్రజలు గమనించాలని కోరారు. రూరల్ డెవలప్మెంట్ లో భాగంగా తిరుమల ఇంజనీరింగ్ కళాశాలను హైదరాబాదుకు తరలించింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని ప్రశ్నించారు. కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం స్వర్గీయ మాజీ మంత్రి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ఫిల్టర్ బెడ్ ని ఏర్పాటు చేస్తే అందులోని మిషనరీస్ ను కూడా అమ్ముకున్న మీరు మా నాయకుల గురించి మాట్లాడే అర్హత మీకు లేదన్నారు. 1989 నుండి జువ్వాడి కుటుంబం రాజకీయాల్లో ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందన్నారు. కానీ మీరు 2009లో రాజకీయాల్లోకి వచ్చారన్న విషయాన్ని మర్చిపోయి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ధర్మపురి దేవస్థాన ఆలయ చైర్మన్ గా పని చేసిన గొప్ప వ్యక్తి గురించి ఏ రాజకీయం చేశాడని మాట్లాడడం బిఆర్ఎస్ నాయకులకు సబబు కాదన్నారు. కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి అంటే ఆటో వెటర్నరీ కళాశాల, ఇటు పాలిటెక్నిక్ కళాశాలను, తీసుకువచ్చిన ఘనత స్వర్గీయ రత్నాకర్ రావు దేనన్నారు, గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మీరు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన యూరియా కంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 2166 మెట్రిక్ టన్నుల యూరియాను అదనంగా సప్లై చేయడం జరిగిందన్నారు అవగాహన లేనితనంతో మాట్లాడడం తగదని ఇప్పటికైనా గడిచిన 10 సంవత్సరాలలో మీరు చేసిన దానికంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే మీ కంట రెట్టింపు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా పేదవారు కూడా కడుపునిండా తినాలని సంకల్పంతో సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందని,దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు కళ్ళ బొల్లి కబుర్లు పక్కన పెట్టి అభివృద్ధి సంక్షేమం కోసం పాటుపడాలని కోరారు. కొనరావుపేట రైతు సబ్ స్టేషన్ గురించి విద్యాసాగర్ రావు ను అడిగితే మీరు నాకు ఊరికనే ఓటు వేశారా డబ్బులు ఇస్తే వేశారు కదా నేను మీకు పని ఎందుకు చేయాలని అన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. విద్యాసాగర్ రావు ఎమ్మెల్యేగా గెలిచిన 100 రోజుల వ్యవధిలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని లేదంటే ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటానన్న మాట వాస్తవం కాదా, కొండ్రికల్ల బ్రిడ్జి నిర్మాణం కోసం బాండ్ పేపర్ రాసిచ్చిన మీరు ఎన్నికల్లో గెలిచాక బ్రిడ్జి ప్రస్తావని తీసుకురాకుండా కాలం వెళ్ళదీసిన మాట వాస్తవం కాదా, కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కృషితో నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఇది ప్రజలందరికీ తెలుసునన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఏ పదవి ఉందని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేశారు మీరు చేస్తే సంసారం ఇతరులు చేస్తే వ్యభిచారం అని ప్రశ్నించారు. జువ్వాడి కుటుంబం గత 17 సంవత్సరాలుగా ఏ పదవి లేకుండా ప్రజా క్షేత్రంలో ఉంటూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. వారు స్థానికులు కాదు అని మాట్లాడడం తగదన్నారు ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్,కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్,కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కరిపెల్లి అజయ్,కోరుట్ల మండల యూత్ ఉపాధ్యక్షులు ముక్కెర రాజేష్, ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,యూత్ కాంగ్రెస్ నాయకులు తోకల అక్షయ్, తోకల నవీన్, డానియల్, రిశ్వంత్,విజయ్, అజయ్, సాగర్,పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ ఇన్సూరెన్స్ సద్వినియోగం చేసుకోండి

**తెలంగాణ గంగపుత్ర ఐక్యత మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జిల్లా రమ్య.**



**జగిత్యాల,ఆగస్టు 05, (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఉద్యోగులు తప్ప కూలీలతో పాటు అందరు అర్హులే తెల్ల రేషన్ కార్డు తప్పనిసరి. ఏడాదికి రూ. 22 మాత్రమే 5 సం.రాలు ఒకేసారి చెల్లించాలి, కేవలం 110/-రూ.. మాత్రమే. అవగాహన పెంచుకుందాం. అందరికీ చేరేలా చేయండి. 1)18 నుండి 55 వయసు ఉన్న స్త్రీ. పురుషులు అర్హులు. 2) ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఎలాంటి కూలీలైన,ఇతరులైన ఇందులో చేరవచ్చు. 3) రేషన్ కార్డు,ఆధార్ కార్డు, జిరాక్స్ జత చేయాలి. 4) బ్యాంకు చలానా జత చేసి లేబర్ ఆఫీస్ లో ఇవ్వాలి. ప్రయోజనాలు: 5) పాలసీదారు సహజ మరణం పొందితే రూ. 1,30,000/-రులు ఇన్సూరెన్స్ 6)అలాగే ప్రమాద వశాత్తూ మరణం వల్ల 5.6,00000/- 7) ఒక ఇంట్లో ఇద్దరు ఆడపిల్లలు వుంటే ఒకొక్కరికి వివాహ నజరానాగా 30,000/-రూ 8) ప్రసవ కానుకగా రెండు ప్రసవాలకు 30,000/-రూ,,చొప్పున వచ్చే అవకాశం ఉంది. 9) 1 సంవత్సరాల పాలసీ పొందిన తరువాత లబ్ధిదారునికి ప్రమాదం జరిగి 50% వికలాంగులుగా ఉంటే 2.50 లక్షలు,అదే 100% ఉంటే 5 లక్షల పరిహారం పొందే అవకాశం ఉంది. ఈ లేబర్ ఇన్సూరెన్స్ ఒకసారి 110/- రూ. చెల్లిస్తే 5 సంవత్సరాలు వరకు చెల్లించనక్కర్లేదు. చెల్లించన క్కర్లేదు. అంటే అంటే మీరు చెల్లించేది సంవత్సరానికి 22/-రూ. అన్నమాట వెంటనే మీరు, మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులందరిని చేర్పించండి. ఇలాంటి ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి అత్యంత అవసరమైనవి. కావున వెంటనే మీ మండలంలోని కార్మిక అధికారిని (లేబర్ ఆఫీసర్) ఎంపీడీఓ /తహసీల్దార్ ను సంప్రదించండి. చివరగా ఒక్క మాట ఈ పథకంలోకి చాలా మంది కార్మికులు మాత్రమే చేరవచ్చని అనుకుంటారు. అది కానే కాదు. తెల్ల రేషన్ కార్డు కలిగి వున్న ప్రతి కుటుంబం ఈ పథకానికి అర్హులే.

## మాజీ ఎంపీటీసీ అనారోగ్యంతో బాధపడుతుండగా కలిసి పరామర్శించిన మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత

**జగిత్యాల,ఆగస్టు 5, (ప్రజాజ్యోతి)**



రాయికల్ మండల కుమ్మరిపెల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ నాగరాజు అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం రోజు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థి అడిగి తెలుసుకున్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. వారి వెంట మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కమలాకర్ రావు మాజీ సర్పంచ్ నందయ్య నాయకులు అజయ్ కుమార్ సాగర్ శేఖర్ అస్లం తదితరులు ఉన్నారు.

# మాజీ కౌన్సిలర్ రాధ మృతి

**- అంతిమయాత్రలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు**




**కోరుట్ల ఆగస్ట్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ ఏక్కలదేవి రాధ ఈరోజు మృతి చెందారు. విషయం తెలిసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు కోరుట్ల పట్టణంలోని ఆమె స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం,శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు ఉన్నారు

# అసంపూర్తిగా ఉన్న వంతెనల స్థలాలను పరిశీలన

**- జువ్వడి కృష్ణారావు**



**కోరుట్ల ఆగస్ట్ 05 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణం నుండి సంగేమ్, అలాగే ఏఖిన్ పూర్ గ్రామాలలో అసంపూర్ణంగా ఉన్న వంతెన లను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పరిశీలించారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను కలిసి ఈ వంతెనలను పూర్తి చేయడానికి ని నిధులు మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేయగా, కోరుట్ల సంగేమ్ గ్రామాల మధ్యనున్న వాగుపై వంతెన కోసం మూడున్నర కోట్లు అలాగే ఎఖిన్ పూర్, సంగేమ్ గ్రామాల మధ్య ఉన్న వాగుపై వంతెనల పూర్తి కోసం ఒకటిన్నర కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రి శ్రీమతి సీతక్క కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు,కు ఇందుకు సహకరించిన జువ్వడి కృష్ణారావు, ల కు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. వంతెనల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నయీమ్ మున్సిపల్ మాజీ చైర్మన్ వేణుగోపాల్,ఉపాధ్యక్షుడు డిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ నేమురి భూమయ్య, జిందం లక్ష్మీనారాయణ, పోతుగంటి శంకర్ ఉన్నారు.